# ముడిపడమ్మేత్లో

**చెళ్ళూరి సీతారాజేశ్వర రావు...**

ఆదిమూర్తి ఒప్పుకున్నాడు.

"మరేం ఆలస్యం లేదు. సత్రంనుంచి పెళ్ళివారు వచ్చేస్తున్నారు. ఓ పావుగంటలో బయలుదేరడమే!" అన్నాడు టూరిస్టు డ్రయివరు.

"టీ త్రాగి వచ్చేస్తాను" ఆదిమూర్తి ప్రక్క హోటల్లోకి దారితీశాడు. సాంబారు ఇడ్లీ చెప్పాడు. టూరిస్ట్ డ్రయివర్ యిచ్చిన యిరవై సంతోషాన్నిచ్చాయి. దుర్గ గుడికేసి రావడం మంచిదే అయిందనుకున్నాడు.

ఆదిమూర్తి ఓ సిటీ బస్సు డ్రయివర్‌గా వుండేవాడు. బస్సు ఓనర్ మారడంతో వుద్యోగం పోయింది. 'డ్రయివర్ కావాలా?' అంటూ రోజూ తిరుగుతున్నాడు. కాని ఫలించడం లేదు. ఆరోజు మధ్యాహ్నం దుర్గ గుడికేసి పోతూండగా కాలవ వార టూరిస్ట్ ఆగివుంది. డ్రయివరు, క్లీనరు మరొక అతను చర్చల్లో వున్నారు.

టూరిస్ట్ డ్రయివర్‌కి జ్వరం వచ్చింది హఠాత్తుగా. ఈ పెళ్ళివారిని జగ్గన్న పేటలో దింపి, అక్కడినుంచి మరో పెళ్ళివారిని విజయవాడ తీసుకురావాలి. వారికి డ్రయివర్ కావాలి. ఆదిమూర్తి తనగురించి చెప్పుకున్నాడు.

ఆదిమూర్తి సిగరెట్ వెలిగించి బస్సు ఎక్కాడు. పెళ్ళివారు ఎక్కుతున్నారు. టూరిస్ట్ డ్రయివరు ఎదుట సీట్లో దుప్పటి కప్పుకుని కూర్చున్నాడు. ఆదిమూర్తి స్టార్టు చేశాడు పెళ్ళికూతురు, పెళ్ళికొడుకు చిన్నకారులో వచ్చి ఆఖర్న ఎక్కారు. ఆడపెళ్ళివారు టాటా చెబుతున్నారు.

ఆదిమూర్తి ఏలూరురోడ్ ఎక్కించాడు బస్సుని.

నాలుగు రోజుల్లో ఆదిమూర్తి దగ్గర నలభై రూపాయలు పోగయ్యాయి, ఖర్చులుపోను. తిరిగి పనిలేకుండా పోయింది. మందుకొడుతూ యింటిదగ్గర కాలక్షేపం చేశాడు.

అతడికి సంసారం గురించి ఎప్పుడూపట్టదు. అన్నీ అంకమ్మ చూసుకుంటుంది. ముగ్గురు పిల్లలున్నారు, ఆదిమూర్తికి యింకా బాధ్యత తెలియలేదు! అంకమ్మ నాలుగిళ్ళలో పనిమనిషిగా పనిచేస్తూ సంసారాన్ని పోషిస్తుంది.

"తాగి తొంగుంటే అయిపోద్దా?....యశోదమ్మగారికి డ్రయివరు కావాలంట. నిన్నురేపు కనబడమన్నారు."

అంకమ్మ రాత్రి వచ్చేసరికి నిషాగా దొర్లుతున్నాడు. మూల్గాడు మాట్లాడకుండా.

"ఎప్పుడూ ఒకటే తీరు!" అంకమ్మ విసుక్కుంటూ లోపలకి వెళ్ళిపోయింది. ఇళ్ళలో తెచ్చింది పిల్లలకి పెట్టి నిద్రపోగొట్టింది. ఆదిమూర్తికి కంచంలో పెట్టి తెచ్చింది. నిషాలో తొందరగా తినేశాడు.

"ఎక్కడ పనన్నావు?" పెళ్లాన్ని మంచం పైకిలాగి అడిగాడు.

అంకమ్మ చెప్పింది. "శుభ్రంగా తయారై ఎల్లు. ఆయమ్మ మురికిగావుంటే ఒప్పుకోదు."

"అలాగే!" రవిక వూడతీశాడు.

"దానికి లోటులేదు!" అంకమ్మ నవ్వింది.

ఆదిమూర్తి ఏడింటికల్లా తయారై భార్య చెప్పిన అడ్రస్‌కి వెళ్ళాడు.

తీర్థస్వామి వరండాలో పేపరు చూస్తున్నాడు. ఆధిమూర్తి నమస్కరించి, లైసెన్స్ చూపించాడు!

యశోద లోపలినుంచి "టాక్సీకయినా ఫోన్ చెయ్యండి....అవతల ముహూర్తందాటిపోతోంది. మనకి కారున్నా వినియోగంలేదు:" గట్టిగా అంటూ వచ్చింది.

"తొందర పడకోయ్! ఇతనేమన కొత్త డ్రయివర్!" అంటూ ఆదిమూర్తి కేసి తిరిగి "అమ్మగార్ని పెళ్ళికి తీసుకుపో..నీ డ్రయివింగ్ ఆమెకి నచ్చాలి. మిగతావి సాయంత్రం మాట్లాడుకుందాం!" తీర్థస్వామి అన్నాడు.

"మంచిది సార్!"

ఆదిమూర్తి గ్యారేజీ తాళాలు అందుకుని ప్లిమత్‌ని పోర్టికోలోకి తెచ్చాడు. యశోద వచ్చేలోపుగా తొందరగా తుడిచాడు.

"మరచిపోక" తీర్థస్వామి హెచ్చరించారు.

"నాకు తెలియదుటండీ...పోనీయ్!" డోర్ మూసింది.

కారు బయలుదేరింది. ఆమె తొందరగా పోవాలేమోనని స్పీడ్‌గా డ్రయివ్ చెయ్యసాగేడు. ఓ పిల్లవాడు రోడ్డుకి అడ్డంగా రావడంతో సడన్ బ్రేక్ వెయ్యవల్సి వచ్చింది. "ఏమిటది?" కసురుకుంది.

పెళ్ళివారిల్లు వచ్చింది "ఓ గంట పడుతుంది రావడానికి. కారు వదలిపోక!" అని లోపలకి వెళ్ళింది.

ఆదిమూర్తి సిగరెట్టువెలిగించి, బాక్‌డోర్ తీసి సీటుమీద పడుకోబోయాడు. దానిమీద గొలుసు వ్రేలాడుతోంది. 'అమ్మగారు పడేసుకుంది' అనుకున్నాడు, ఆశ పుట్టింది. ఆలోచించాడు. గొలుసు సీటు వెనుకగా పడేశాడు! వచ్చాక ఆమె అడిగితే వెతికి యివ్వవచ్చు! ఏ పెళ్ళిసందడిలోనో పోయిందనుకుంటే తను అమ్ముకోవచ్చు.

యశోద పెళ్ళినుంచిరాగానే కారుఎక్కింది. గొలుసు సంగతి అడగలేదు. ఆదిమూర్తి సంతోషించాడు.

ఇంటిదగ్గర కారు ఆగింది. "మూడింటికి వచ్చేయి. ఎయిర్‌పోర్టుకి వెళ్ళాలి!" అన్నది

**ఆదిమూర్తి సిగరెట్టు వెలిగించి, బాక్‌డోర్ తీసి సీటుమీద పడుకోబోయాడు. దానిమీద గొలుసు వ్రేలాడుతోంది. 'అమ్మగారు పడేసుకుంది' అనుకున్నాడు ఆశ పుట్టింది. ఆలోచించాడు గొలుసు సీటు వెనుకగా పడేశాడు! వచ్చాక ఆమె అడిగితే వెతికి యివ్వవచ్చు!**



ఆదిమూర్తి గొలుసు జేబులో వేసుకున్నాడు. షరాబుబజారుకి వెళ్ళాడు!

గొలుసు అమ్ముడపలేదు.

"అంతా బండారం!" సణుకున్నాడు.

ఆదిమూర్తి భోజనమయ్యాక యశోదగారింటికి పోయాడు. ఎవరో అతిథులు వచ్చారు. యశోద కూల్ డ్రింక్స్ కోసం పంపింది ఆదిమూర్తిని, అతిథులు వెళ్ళాక, కారెక్కింది.

ఎయిర్‌పోర్టులో దింపాడు ఆమెను. ఫ్లయిట్ వచ్చేసింది. ఆమె కంగారుగా వెళ్ళింది. ఆదిమూర్తి కారుదిగాడు. బ్యాక్ డోర్ దగ్గర వుంగరం పడి వుంది. మొదటి అనుభవంవల్ల మోజు కల్గలేదు "పలాకు సరుకేమో" అనుకున్నాడు.

"అన్నయ్య....వదినా రాలేదు!" యశోద తిరిగి వచ్చింది.

ఆదిమూర్తి గొలుసు, వుంగరం ఆమెకిస్తూ "వెనక సీటులో పడివున్నాయమ్మా" అన్నాడు వినయంగా.

"నయం...నువ్వు చూశావు కనుక సరిపోయింది. అసలేనాకు మరపు ఎక్కువ!"

కారు యింటికి వచ్చింది. గ్యారేజీలో పెట్టి తాళంవేసి "రేపు ఎన్నింటికి రానమ్మా?" అనడిగాడు.

"రానక్కర్లేదు. ఇదిగో ఈ రోజు జీతం"

ఆదిమూర్తి తెల్లబోయాడు.

"నీకు నిజాయితీలేదని తెల్సిపోయింది. ఉదయం నేను గొల్సు పడేసుకోలేదు. అక్కడ పెట్టాను. నేను పెళ్ళి నుంచి రాగానే నువ్వు ఎందుకు చెప్పలేదు? నేను అడగలేదని బజారుకి పరిగెత్తావు! అది నకిలీనగ. సాయంత్రం వుంగరం బంగారందే. అయినా నమ్మలేక నిజాయితీ ప్రదర్శించావు. ఈ పని ప్రొద్దుట చేస్తే ఎంతో ఆనందించేదాన్ని. మాది పెద్ద వ్యాపారం! నిజాయితీగల డ్రయివర్ కావాలి! నువ్వు మరోచోట ప్రయత్నించుకో!" అనేసి యశోద లోపలకెళ్ళిపోయింది.

ఆదిమూర్తికి తల కొట్టేసినట్లయింది. అక్కడ వుండలేక విసురుగా రోడ్డెక్కాడు. ✱





# JOIN AT ONCE

**Best Result ! Very Low Fee ! Efficient Postal Tuition !**

1. **M.B.A., M.B.M., A.M.I.B.M., D.B.A., D.B.M.; LL.B.;** (Any degree holders are eligible)
2. **MYSORE / ANDHRA B.A.; B.Com. & M.A.** (No previous School or College study required)
3. **OSMANIA B.A., B.Com. (one sitting)** (P.U.C./Inter Passed are allowed)
4. **S.V.M.A. / M.Com. (two sittings)**
5. **COM. UNIVERSITY-INTER, D.Com., B.Com. B.Com. (Hons.), & M.Com.** (S.S.L.C. S.S.C. H.S.C., MATRIC, P. U. C., Pre-degree, INTER ENGG. DIPLOMA Passed / Failed are eligible)
6. **ANDHRA MATRIC** (No previous school study required) **Bank Officers / Clerks Course. Allopathy Course.**
7. ACCOUNTANCY 8. SERVICE COMMISSION
9. **SHIVAJI M. A. (one sitting)** 10. **A.M.I.E. (Engg.)**

POPULAR AND EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD !

Recognised and affiliated with I.A.E. I.B.A.M., A.I.C.A. & Com. University

GUARANTEE CERTIFICATE WILL BE ISSUED

FOR FULL PARTICULARS PLEASE SEND Rs. 2/- By M.O.

## SRI MURUGAN TUTORIALS

(Estd. 21-3-1952. Govt. Regd. No. 3072)

**H.O. RISHIVANDIAM, PIN-606 205, TAMILNADU.**

**REGIONAL OFFICE: 41, ARCOT ROAD, KODAMBAKKAM, MADRAS-24.**